# చీకటి వెలుగుల కౌగిటిలో.. చిందే కుంకుమ వన్నెలు..

**చిత్రం: చీకటి వెలుగులు (1975)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీత రచయిత: దేవులపల్లి**

**సంగీతం: చక్రవర్తి**

---

**పల్లవి:**

చీకటి వెలుగుల కౌగిటిలో.. చిందే కుంకుమ వన్నెలు..

చీకటి వెలుగుల కౌగిటిలో.. చిందే కుంకుమ వన్నెలు...

ఏకమైన హృదయాలలో ఓ ఓ.. ఏకమైన హృదయాలలో

పాకే బంగరు రంగులు!!

ఈ మెడ చుట్టూ గులాబీలూ.. ఈ సిగపాయల మందారాలూ

ఈ మెడ చుట్టూ గులాబీలూ.. ఈ సిగపాయల మందారాలూ!!

ఎక్కడివీ రాగాలూ?? చిక్కని ఈ అరుణ రాగాలు..

అందీ అందని సత్యాలా!! సుందర మధుర స్వప్నాలా!!

**చరణం 1:**

తేటనీటి యీ ఏటి ఒడ్డున.. నాటిన పువ్వుల తోట

తేటనీటి యీ ఏటి ఒడ్డున.. నాటిన పువ్వుల తోట!!

నిండు కడవల నీరు పోసి.. గుండెల వలపులు కుమ్మరించి
ప్రతి తీగకు చేయుతనిచ్చి.. ప్రతి మాను పులకింప జేసి

మనమే పెంచినదీ తోట.. మరి ఎన్నడు వాడనిదీ తోట
మనమే పెంచినదీ తోట.. మరి ఎన్నడు వాడనిదీ తోట

మరచిపోకుమా తోటమాలి.. పొరపడి అయినా మతిమాలి
మరచిపోకుమా తోటమాలి.. పొరపడి అయినా మతిమాలి!!

## <u>చరణం 2:</u>

ఆరు ఋతువులు ఆమని వేళలే మన తోటలో..
అన్ని రాత్రులు పున్నమి రాత్రులే మన మనసులో..

మల్లెలతో వసంతం.. చేమంతులతో హేమంతం..
వెన్నెల పారిజాతాలూ.. వానకారు సంపెంగలు
అన్నీ మనకు చుట్టాలేలే.. వచ్చీ పోయే అతిథులే..

ఈ మెడ చుట్టూ గులాబీలూ.. ఈ సిగ పాయల మందారాలూ..
ఎక్కడివీ రాగాలూ?? చిక్కని ఈ అరుణ రాగాలు !!

## <u>చరణం 3:</u>

గల గల మనగూడదూ.. ఆకులలో గాలి..
జల జల మనరాదూ.. అలలతో కొండ వాగు!!

నిదరోయే కొలను నీరు.. నిదరోయే కొలను నీరు

కదపకూడదూ ఊ ఊ..

ఒరిగుండే పూల తీగ వూపరాదు!!

కొమ్మపైనిట జంట పువ్వులూ.. గూటిలో ఇట రెండు గువ్వలూ!!

ఈ మెడ చుట్టూ గులాబీలూ.. ఈ సిగపాయల మందారాలూ..

ఎక్కడివీ రాగాలూ?? చిక్కని ఈ అరుణ రాగాలూ!!

మరచిపోకుమా తోటమాలి.. పొరపడి అయినా మతి మాలి!!